
నేను దిగిన బస్సు వెళ్ళిపోయికూడా అరగంటైంది. ఎవరూ వచ్చినన్ను ఇంకా పలకరించలేదు. కనీసం ఆప్రయత్నాలలోకూడా ఎవరూ ఉన్నట్లు లేరు. నాకు అవమానంగా తోచింది.

వెనక్కి వెళ్ళిపోదామా అనుకున్నాను. ఈ బుర్రలోకి ఒక ఆలోచన అంటూ రావడం ఆలస్యంగానీ, ఆలోచన వచ్చాక అమలు చెయ్యటంలో ఆలస్యం ఉండదు.

వెనక్కి వెళ్ళిపోయి సావకాశంగా కాత్యాయినికి ఉత్తరం రాస్తే సరిపోతుంది. నా తప్పేమీ లేదు. సరిగ్గానే వచ్చాను. ఎవరూ బస్స్టాండ్కైనా రాలేదు. అందుకే నాకు కోపం వచ్చి....అని రాస్తే ఎలా ఉంటుంది, అనుకుంటూ బస్స్టాండులోకి నడిచాను.

విచారణ అని ఉన్న కౌంటర్లోకి వెళ్ళి తిరుగు బస్సు ఎప్పుడో విచారించాను. వాళ్ళు చెప్పిన జవాబు విని మరీ విచారించాను. ఇంకో నాలుగు గంటలకు కానీ తిరుగు బస్సు లేదు నాకు.



నాలుగు గంటలు. నాలుగు గంటలంటే తేలికైన సంగతి కాదు. రెండొందల నలభై నిమిషాలు!! బాబోయ్!

ఏం చేయాలి??

వెనక్కి వచ్చి మళ్ళీ బస్‌స్టాండు లోపల ఓ చిన్న బెంచీమీద కూలబడ్డాను. బ్రీఫ్‌కేస్‌నుంచి "మాన్, ఉమన్ అండ్ ఛెయిల్డ్"పుస్తకం తీశాను.

మాన్ నేను ఉన్నాను.

ఉమన్ కాత్యాయనీ ఉంది.

కానీ....ఛెయిల్డ్ ఏదీ?....ఉండదు.

ఎందుకంటే కాత్యాయనికి ఇంకొకరితో పెళ్ళవుతోంది.

ఆ పెళ్ళికోసమే నేనీ ఊరు వచ్చింది.

చెప్పుకుంటే సిగ్గుగానూ ఉంది. చిత్రంగానూ ఉంది. కానీ నిజమది నేను ప్రేమించిన కాత్యాయనికీ రోజు ఈ ఊళ్ళోనే పెళ్ళి. నేను పెళ్ళాడుదామనుకొన్న పిల్ల మెడలో ఎవరో పుస్తె కడుతోంటే చూడ్డానికొచ్చాను నేను.

శుభలేఖ అందుకొన్నప్పటి నుంచీ ఎంతో అనుకొన్నాను. ఏమైనా ఈ పెళ్ళికి వెళ్ళకూడదని. కానీ శుభలేఖవచ్చిన రెండో రోజున కాత్యాయని రాసిన ఉత్తరం నా నిర్ణయాన్ని దెబ్బ తీసేసింది. "చందూ ఆత్మీయులెవరయినా నాకుంటే అది నువ్వే. నాకు తెలుసు. నిన్న శుభలేఖ పోస్టు చేశా. పెళ్ళికిరా. నువ్వు లేకుండా నా పెళ్ళి జరగడం నాకిష్టం లేదు. తప్పకుండారా. నీకోసం బస్‌స్టాండుకు మా మనుషుల్ని పంపిస్తా. నిన్ను గుర్తు పట్టడానికి వాళ్ళకో గుర్తు చెప్తాను. బ్రీఫ్‌కేస్‌మీద ఆ స్టిక్కర్ అంటించుకురా' అని రాసి కాత్యాయని సంతకం చేసింది.

కాత్యాయని కోరినట్లే ఆ స్టిక్కర్ అంటించుకొని వచ్చాను. ఒక్కసారి బ్రీఫ్‌కేసుకేసి చూశాను. ఆ స్టిక్కర్ అందంగా ఉంది. 'మేక్‌లవ్, నాట్‌వార్' అని ఉంది దానిమీద!!

చిత్రంగాఉంది. అసలు కాత్యాయనితో పోట్లాడవలసినవాడిని నేను. 'మేక్‌లవ్, నాట్‌వార్' అని బోర్డు తగిలించుకొని తిరుగుతున్నాను. ఎంత చవటనో అనిపిస్తుంది నాకు!

ఆ స్టిక్కర్‌ను నాకు కాత్యాయనే కావి ప్రజంట్ చేసింది.

ఆరోజు ఇద్దరం ఆఫీసు ఎగ్గొట్టి సినిమాకు వెళ్ళాలని నిర్ణయించుకున్నాం మేం! కాత్యాయని వస్తాను, టాకీసు దగ్గర వేచి ఉండమంది. రెండు గంటలకు మాట్నీ. కాత్యాయని రాలేదు.

మూడయింది కాత్యాయని రాలేదు.

నాలుగింటికి కాత్యాయని వచ్చింది. ఆటోలో!

మాట్నీ ప్రోగ్రాం పోయినట్లే లెక్క. ఇంక ఎన్ని అనుకొని ఏంచేసినా లాభం లేదు. అనుకొని ఊరుకున్నాను. నా మౌనాన్ని నా కోపంగా అర్థం చేసుకుంది. అందుకే ఆటోలో వెళుతోంటే తను ఆలస్యంగా రావడానికి అరవై కారణాలు చెప్తానంది.

"అరవై ఎందుకు? అసలైంది చెప్పు" అన్నాను నేను.

"అసలైంది చెప్తే నువ్వు నమ్మవ్"

"చెప్పమన్నాగదా" నమ్ముతానన్నట్లు భరోసా ఇస్తూ అన్నాను.

"ఆఫీసులో ఏదో అర్జంటు పనొస్తే అంటూనే నవ్వేసింది కాత్యాయని.

"నువ్వు నమ్మవ్‌గానీ నిజమది"

"అదే! అర్జంటంటే ఆరు నెలలు. ఇంపార్టెంట్ అంటే ఇరవై నెలలు అని నువ్వేకదా చెప్పావ్"

"అది ఆ రోజుకథ. ఇది ఈరోజు నిజం"

కాత్యాయని నవ్వుతూ నిజం చెప్తోంది. కానీ నమ్ముతూన్నా నమ్మనంటున్నాను. ఇది మా ఇద్దరిమధ్యా నిరంతరం జరిగే ఘర్షణే.

ఆటో ఆగింది. ఏదో బుక్‌షాపుముందు.

"ఎందుకిక్కడికి అన్నాను?"

"సినిమా లేదుగదా. అందుకే ఇక్కడ కాసేపు పుస్తకాలుచూసి, ఆతర్వాత ఏ హోటల్‌కో వెళ్ళి....

"నేనురాను. నాకు ఆఫీసులో అర్జెంటు పని ఉంది!"

"ఏదీ? సాయంత్రం అయిదింటికా?" అనడిగింది నవ్వుతూ కాత్యాయని.

పాలకోడేటి సత్యనారాయణరావు మంచి రచయితేకాదు. మంచి మిత్రుడుకూడా! రక్త సంబంధీకులపట్ల కన్నా కూడా



అతను స్నేహానికి ప్రాణమిస్తాడు.

రాయగలిగిన సత్తా ఉన్న కొద్దిమందిలో ఇతనూ ఒకడు. కానీ పరమ బద్ధకస్తుడు. ఈ మధ్య ఇతనికి రాయకుండానే కీర్తి సంపాదించాలనే తపన ఎక్కువగా ఉన్నట్టుగా నాకనిపిస్తున్నది. ఈ వాతపడిన తర్వాతన్నా ఇతను కలానికి పదును పెడతాడనిఆశిస్తాను. ఇతనికి ఒకేభార్య, ఇద్దరు పాపలు. ఓ బాబు ఉన్నారు.

**-చందు సోంబాబు**



## రెండు తలల నక్క

ఒక అపూర్వమైన విషయాన్ని చూసినపుడే ప్రకృతిలోని నిగూఢత మనకు అర్థమౌతుంటుంది. ఎంతో ఆశ్చర్యం కల్గుతుంది. లాస్‌ఏంజిల్స్ నగరంలో జంతు ప్రదర్శన శాలలోని రెండుతలలు కల్గిన నక్క ఓ అద్భుతం. ఇది ఫెన్నెక్ జాతికి చెందింది. పెద్ద పెద్ద చెవులతో, కోలగా నాజూకైన అందమైన ముఖంతో ఇట్టే ఆకర్షించే ఈ నక్కలు ఆరేబియా ఎడారుల్లోను, సహారా ఎడారిలోనూ జీవిస్తాయి. ఇవి నీళ్ళు తాగకున్నా ఎంతోకాలం బ్రతగ్గలవు. ముఖ్యంగా వాటికి వున్న వినికిడి శక్తి గొప్పగా చెప్పుకోతగింది.

నేను నవ్వలేదు. "మా ఆఫీసులోనూ కొన్ని అర్జెంటుపనులు ఉంటాయి తెలుసా? మాదసలే ప్రజాపనుల శాఖ!" అన్నాను నేను సీరియస్‌గా.

"నిజమే! రోడ్లమీద గోతులు త్రవ్వి వాటిని పూడ్చకుండా ప్రజల పనిపట్టే శాఖ మీదే!" అంటూ కాత్యాయని షాపు లోకి దూరింది.

అక్కడ కొన్ని పుస్తకాలు అటూ యిటూతిప్పింది. ఆఖరికి ఓ రెండు పుస్తకాలు, ఈ స్టిక్కరూ కొంది. ఆ స్టిక్కర్ నాకు అందించింది.

"ఇదెందుకూ?" అన్నాను నేను.

"కొంచెం బుద్ధొస్తుందేమోనని!" అంది కాత్యాయని నవ్వేస్తూ.

—ఆ తర్వాత అర గంటకు మేం హోటల్‌లో ఫామిలీ రూంలో కాఫీతాగాం.

"ఇక్కడికి తెచ్చావేమిటి? ఇది ఫామిలీ రూం!" అంది కాత్యాయని కొంచెం తమాషాగా.

"నిజమే! నీదో ఫామిలీ, నాదో ఫామిలీ!...."

"అలాక్కాదు. ఇద్దరిదీ ఒకే ఫామిలీ అయితేనే రానిస్తారట ఈసారినుంచి!"

"ఈసారి నుంచి కదా! నాదీ, మా ఆవిడదీ ఒకే ఫామిలీ. అని చెప్పే తీసుకొస్తాలే! నిన్నుకాదు.... మా ఆవిడను,



# నలుగురిలో ఒకరు

ప్రపంచ జనాభాలో ప్రతి నలుగురిలో ఒకరు చైనీయుడు కావచ్చునట. క్రీస్తుశకం రెండు వేల ఏళ్ళ నాటికి చైనా జనాభా 1800 మిలియన్లకు చేరుకుంటుం దని భావిస్తున్నారు.

నా శ్రీమతి?....!" అన్నాను నేను.

కాత్యాయని నవ్వింది. "మీ ఆవిడో, నీ శ్రీమతో....ఎవరైనాసరే! పాపం ఆవిడకు ఈ భూమ్మీద నూకలు చెల్లిపోయి ఉంటాయి ఆ రోజుతో! ముందే చెప్తున్నా నా మెడలో తప్ప ఇంకెవరి మెడలోనైనా పుస్తెకట్టే ప్రయత్నం చేశావో....జాగ్రత్త" అంది కాత్యాయని.

నేనేంజవాబివ్వలేదు. ఎదురుగా ఎందరో సినీమా తారల కాలెండర్లున్నాయి. వాటిలో హేమమాలిని కాలెండర్‌కేసి చూస్తూ ఉండిపోయాను. నిజంగా ఎంత అందంగా ఉందోననిపించింది.

"ఏమిటి, అటు చూస్తున్నావ్? ఆవిడకు పెళ్ళయింది. మొగుడి పేరు ధర్మేందర్ సింగ్. ఉరఫ్ ధర్మేంద్ర. ఉరఫ్ హీమాన్. అతనికి ఇంకో పెళ్లామూ ఉంది. ఆవిడ పేరు ప్రకాష్. అయినా హేమా అంటేనే ఈ హీమాన్‌కు ఇష్టం. పెళ్ళయిన ఆడదాని వంకచూశావో నీ కళ్ళుపేలిపోతాయ్ పేలిపోకపోయినా, ఆ ధర్మేంద్ర నీ పని పట్టేస్తాడు. ఆఖరికి మళ్ళీ నేనే "పతిభిక్ష" అంటూ రావాలి, గుర్తుంచుకో!" అంది కాత్యాయని.

చూపు మరల్చి రెండో కాలెండర్ కేసి చూశాను.

"లాభం లేదబ్బాయ్—ఆవిడ పేరు రేఖ. ప్రేమా—పెళ్ళిళ్ల మధ్య ఉయ్యాలూగుతున్న ఏకైక పతివ్రత ఆవిడ! ఆవిడమీద కన్నేస్తే—ఆమె మాజీ భర్తలు, ప్రస్తుత హస్బెండ్‌లూ, భవిష్యత్ ప్రియులూ—అందరూ ఒకేసారి దాడి చేసేస్తారు. బీశేర్‌ఫుల్.... అదుగో, ఆవిడా....ఆవిడా అసలు ఎవ్వరూ పనికిరారు నీకు. నేను తప్ప! ఈ ప్రపంచంలో ఎవరూ లేరు నీకు దక్కాల్సిన ఆడది. నువ్వంటే ఇష్టపడే ఆడదీ—ఒక్క నేను తప్ప!...."

నేను ఏమీ అనలేదు. నవ్వేశాను.

ఆ తర్వాత ఇద్దరమూ సినిమా కెళ్ళాం. ఫస్ట్‌షోకే! సినిమాలో హీరో ఇద్దర్నీ

# జాతిరత్నాలు

(1) వ్యక్తికి బహువచనం శక్తి.
—శ్రీశ్రీ

(2) మానవుడు జీవితంలో ముందంజ వేయడానికి రెండు కారణాలున్నాయి. ఒకటి భయం. రెండోది శ్రద్ధ.
—నెపోలియన్

(3) శ్రమలో శరీరం రాటు దేలినట్లుగా కష్టాలతో మనస్సు రాటు దేలుతుంది.
—సెనెకా.

(4) సత్యం నీకు స్ఫురించాలంటే నీ హృదయం గాయపడేందుకు కూడా సిద్ధపడాలి.
—బాబ్ డైలాన్

(5) ఆశతో జీవితం గడిపేవాళ్లు ఉపవాసాలతో మరణిస్తారు.
—ఫ్రాంక్లిన్

(6) ఉత్తములని వివేకం, మధ్యములని అనుభవం, అధములని అవసరం, జంతువులని భయం నడిపిస్తాయి.
—సిసిరో.

(7) దాంపత్యంలో ఇద్దరు పుచ్చుకునే సౌఖ్యాన్ని మించినది ప్రపంచంలో మరొకటిలేదు.
—గైర్స్

(8) కడుపు కాలుతున్న వాడికి దేశభక్తి గురించి ప్రబోధించి ప్రయోజనంలేదు.
—హేర్

(9) న్యాయం, చట్టం ఎలకలం బోనువంటివి. అందులో ప్రవేశించడం తేలిక. బైటికి రావడం కష్టం.
...హావ్‌పోర్

(10) సుఖాలు కావాలన్న కోర్కె వున్నంతకాలం, వాటిని వెన్నంటివున్న బాధలు తప్పవు.
—[illegible]

సేకరణ
దాసరి వెంకటేశ్వరరావు

ప్రేమించి, మరో ఇద్దరితో సవ్వంటే నా కిదేగానీ ప్రేమలేదని చెప్పి, ఇంకో అమ్మాయి మెడలో ముడేస్తున్నాడు తాళి.

"చూశావా. మొగాళ్ళ గొప్పతనం!" అన్నాను నేను.

"చూస్తూనే ఉన్నాను. అందుకే గదా ఇంత జాగ్రత్తపడుతున్నాను!" అంది కాత్యాయని.

—అలా అన్న కాత్యాయని ఈరోజు, ఆఖరికి, ఇంకో మగాడి చేత తాళికట్టించుకొనేందుకు సిద్ధపడుతోంది! ఆ పెళ్ళికి హాజరై ఆ దంపతుల్ని ఆశీర్వదించి, వాళ్లు అర్పించే చందన తాంబూలాది సత్కారములు గైకొని, వారిని ఆనందింపజేయ పయనమయి వెడుతున్నాను!!

నేనూ మగాడినేనా?— అనిపించింది నాకు. పరిగెట్టుకు వెళ్ళి అద్దంలోకి చూసుకోవాలి, అనిపించింది. మీసాలూ, గడ్డాలూ ఉన్నాయో, లేవో సరి చూసుకోవాలనిపించింది.

కానీ—

మనిషి మరీ విచారంలో ఉన్నప్పుడే అతనిలో సెన్సాఫ్ హ్యూమర్ కూడా ఉంటుందనిపించింది - అందుకే, అద్దంలోకి చూసుకొని అభాసుపాలు కాకూడదనిపించింది— ఎందుకంటే, అక్కడ అద్దంలో నా ప్రతిబింబానికి మీసాలూ, గడ్డాలూ ఉండవు, నాకు ఉంటే గదా, ఆ ప్రతిబింబానికి ఉండేందుకు!!

ఏం చేయాలి?—

ఎవ్వరూ రాలేదు, నన్ను రిసీవ్ చేసుకొనేందుకు! ఈ పరిస్థితిలో కాత్యాయని ఇచ్చిన అడ్రసు పట్టుకొని వెళ్ళటమా, మానటమా?

—ఏదీ నిర్ణయించుకోలేకపోయాను.

—చేతిలోని పుస్తకం ఒక్కసారి గాలికి అల్లల్లాడింది.

మాన్, ఉమన్ అండ్ చైల్డ్!.... మాన్‌ను, ఉమన్‌ను వెతుక్కుంటూ వెళ్ళటం నామాన్లీహుడ్‌కే అవమానం. అందుకే బస్‌స్టాప్ వెనకగా ఉన్న టీ స్టాల్ లోకి వెళ్ళాను.

"వీరాసామీ వేడివేడి పెసరట్టొకటి వేయించుకో" ఎవరో ఆర్డరిస్తున్నారు.

అటు చూశాను. నల్లగా కాలిన పెనం పెనంముందు మరీ నల్లగా చెమటలుకక్కుతున్న వీరాసామి. పెనంమీద వేగుతున్న పెసరట్టు. అడ్డుమీద అల్లంముక్కలు, ఉల్లిపాయముక్కలు పెనం నుంచి పసందైన వాసనలు.

## తేడా

సినీనటి సుదేష్ణను ఇంటర్వ్యూ చేస్తున్నాడు విలేకరి.

"మీరు పదిహేను సంవత్సరాల నుండి అదే హీరోతో నటిస్తున్నారు కదా! అప్పటికీ, ఇప్పటికీ తేడా ఏమన్నా కన్పించిందా?" అడిగాడు విలేకరి.

"అప్పుడు గెడ్డం గుచ్చుకునేది. ఇప్పుడు ఎముకలు గుచ్చుకుంటున్నాయి." చెప్పింది సుదేష్ణ.

మరీ అటుకేసే చూస్తే బాగుండదని దృష్టి మరల్చాను. టీ కొట్టులో మరో పక్క గ్లాసులోకి టీ పోస్తూ వీరాసామి భార్య వీరాసామికి తగ్గట్టుగా ఉంది. నలుపైనా నాణ్యంగా ఉంది. ఒళ్ళంతా పొంకంగా ఉంది. వీరాసామి పెనంమీద కాలుతున్న పెసరట్టు ఇపుడు గుండెలమీదే వేగుతున్నట్లు అనిపించింది. వేరేవాడి పెళ్లాన్ని చూసి ఇంత వేడెక్కిపోకూడదు కానీ, మనసులో ఈ విరహం చల్లారేలాలేదు.

దీనికింత కారణం కాత్యాయని.

కాత్యాయని "ఊ" అనేసిఉంటే ఈరోజు కాత్యాయని మెడలో తాళికట్టే అదృష్టవంతుడిని నేనే అయి ఉండేవాడిని. ఆమె ఎత్తయిన గుండెలమధ్య అందంగా ఆ లోయలోకి జారిపడే మంగళసూత్రాలను కట్టినవాడిని నేనే అయిఉండేవాడిని. అవసరం వచ్చినప్పుడు....ఛీ అవసరం వచ్చినపుడేమిటి ఎప్పుడూ ఆ మంగళసూత్రాల్ని అటుతోసి, ఆ అందాల్ని అందంగా అందుకొని ఆనందంగా అనుభవించే అదృష్టవంతుడినీ నేనే అయివుండేవాడిని.

కానీ....

కాత్యాయని నాకా అదృష్టం అందించలేదు.

అనవసరంగా పోట్లాట పెట్టుకొంది.

ఆరోజు....

హైదరాబాదులో ఊ, ఆ అనకూడదు కానీ అలా మీరు అన్నారంటే బస్సులవాళ్లు సమ్మె చేసేస్తారు. మీరు వడివేది బస్సు. దాన్ని దయచేసి బస్‌స్టాపులోనే ఆపండి. అన్నారట కొందరు విద్యార్థులు అంతే! మమ్మల్నా మీరామాట అనేది అని ఆ కండక్టర్లు ఆ నాన్‌కండక్టర్లు అందరూ విరుచుకు పడ్డారు. ఎక్కడి బస్సులు అక్కడే ఆగిపోయాయి.

కామత్ దాని పేరయినా, అక్కడ ఖామత్ అని తెలిసినా నేనూ, కాత్యాయనీ అక్కడ కొంత తిని, ఎంతో కాలంగడిపి కిందకు దిగేసరికి ఇదీ శుభవార్త.

'ఏం చేస్తాం?ఆటోలోనే పోదాం' అని ఇద్దరమూకూడా బలుక్కొన్నాక ఆటో ఎక్కాం. అసలే బస్సుల్లేవు. ఇక ఆటోలవాళ్ళ గొడవ చెప్పేదేముందీ. పగటిదోపిడీ అది. నిలువుదోపిడీ అది. దానికితోడు "రామ"నే ఊతపదం వారిది. ఇక అగచాట్లన్నీ అక్కడున్నవారివే!

ఆటో కదిలింది. పక్కనేఉన్న కాత్యాయనిని చూస్తోంటే మనసెందుకో ఊరుకోలేదు. అందుకే అంత వరకు ఎప్పుడు చెయ్యని పనిని ఆరోజు చేశాను.

## అర్ధాంతర క్రియలు



వొక క్షణం
నిర్జీవ నిశ్చల
నిశ్శబ్ద స్మృతి సమాధుల్లో
ఖననం—
మరో నిమిషం
వికలిత జ్వలిత
జ్ఞాపక చితి జ్వాలల్లో
దహనం—
జీవిస్తున్న వర్తమానం
స్మశానం!
నువు జీవచ్ఛవం!
ప్రస్తుతం అనుభూతం!
చేస్తున్నది జీవితం
కాని దానికి—
ఆగమిస్తే రేపటి మరణం
గురించి
భయాందోళనలు దేనికి?

—టి. చంద్రశేఖరరెడ్డి

ఉన్నట్లుండి కాత్యాయనిని దగ్గరకు తీసుకున్నాను. ఎక్కడో– కాత్యాయనికి ఇష్టం ఉండదని తెలిసినా అక్కడ చెయ్యేశాను.

కాత్యాయని ఉలికిపడింది. ఆమెలో తొట్రుపాటు స్పష్టంగా కనిపించింది. అయినా చెయ్యి తియ్యలేదు.

నాచెయ్యిని విసురుగా కిందకు తోసింది ఆమె కళ్ళల్లో నేను ఊహించని కోపం.
"ఏంటీ వెధవ పని?"

"తప్పేముందీ నేడో రేపో.... చెయ్యాల్సిందేగదా"

"తాళికట్టు. ఇప్పుడు ఇక్కడ తాళి కట్టు. ఆతర్వాత నీఇష్టం" అంది కాత్యాయని.

"అంటే కట్టనని నీకనుమానమా?"

"అవన్నీ అనవసరం. తాళి కట్టేంత వరకు తాళలేనివాడివి తాళి కట్టి వెంటనే సొంతం చేసుకోవాలి. కానీ ఇలాంటివి నాకు నచ్చవు. నాకు అసహ్యం."

ఆడది. ఆఫ్టరాల్ ఆడది. ఈ చెల్లాటి మాటలతో మనసును గాయం చేస్తోంది. మగతనాన్ని సవాలుచేస్తోంది. భరించలేకపోయాను. కావాలనే అన్నాను.

"తాళికడతాగదాని రవ్వంత తొందర పడ్డా. తప్పేమిటి? ఏం చేస్తావ్ నువ్వు" అంటూనే మరింత మొండితనంతో అమాంతం కాత్యాయనిని ముద్దెట్టుకొన్నాను.

కాత్యాయని కెవ్వుమంది. ఆటో ఆగిపోయింది.

"నూరో తప్పుకూడా చేసేశావ్. తప్పు నీదికాదు. నువ్వు మామూలు మగాడిలాటివాడివేననుకోవడం నాదే తప్పు. నీకో నెల రోజుల టైం ఇస్తున్నా. శుభలేఖలు అచ్చేసి తీసుకొస్తేనే నీకూ నాకూ మళ్ళీ సంబంధం ఉంటుంది. లేకపోతే మరెప్పుడూ నా ముఖం చూడకు" అంది కాత్యాయని.

అలా అంటూనే ఆటోలోంచి దిగిపోయింది.

## రచయితలకు

❋మయూరికి రచనలు పంపే వారు తమ రచనల విషయంలో నెలలు, సంవత్సరాలు తరబడి నిరీక్షించనక్కరలేదు.

❋మాకు మీ రచన అందిన **నెల రోజుల లోపల** దానిని ప్రచురించేదీ లేనిదీ తెలియ చేస్తాము. రచన నచ్చకపోతే, స్టాంపులున్న కవరు జతపరిస్తే తిప్పి పంపుతాము.

❋మీరు రచనలు పంపవలసిన అడ్రస్: ఎడిటర్, మయూరి సచిత్ర వారపత్రిక, 6-3-56/2, నాంపల్లి స్టేషన్ రోడ్, హైదరాబాదు-500 001 (ఆం. ప్ర)

❋నెలరోజులయినా మీ రచన గురించి ఎలాంటి సమాచారం అందకపోతే మీరు ఆ రచనను మరో పత్రికకు పంపుకోవచ్చు.

❋రచనతోపాటు రచయిత ఫోటో + పరిచయం కూడా మయూరి ప్రచురిస్తుంది.

దిమ్మ తిరిగిపోయింది నాకు.

ఊహించని పరిణామం ఇది.

ఏం తప్పు చేశానని. రేపు చెయ్యాల్సిన పనికి ఇప్పుడు తొందర పడ్డాను. నిజమే కానీ అది పెద్ద అపరాధం కాదు.

—అమెరికాలో అయితే అన్నీ ముందే నట. నేను అన్నీ ఎక్కడ అడిగాను!

ఇది అమెరికా కాదు అంటుంది కాత్యాయని. అనొచ్చుగదా అలాగ! ఇలా అవమానించటం దేనికి?

"తప్పు చేశారు సార్!" అన్నాడు ఆటో డ్రైవరు. వెనక్కి తిరిగి. —అంటే అంతసేపూ రియర్ వ్యూలోంచి మమ్మల్ని చూస్తూ. ఈ మాటలు వింటున్నాడన్న మాట!

పళ్ళు కొరుక్కుంటూ ఆటోలోంచి దిగాను. అయిదు రూపాయల నోటు ఒకటి వాడి ముఖాన కొట్టాను.

—టేబుల్ మీదకు పెసరట్టు వచ్చింది. ఘుమఘుమలాడుతూ. పెసరట్టు వడ్డిస్తూ వీరసామి భార్య. అందంగా. పొంకంగా. బింకంగా.......

పెసరట్టు బాగుంది. మనసే మాడిపోతోంది. నాలుగుముక్కలుగా విరుచుకు తినేశాను. డబ్బులిచ్చేశాను.

—తిరుగు బస్సు ఎక్కాను. బస్సులో బ్రీఫ్‌కేసు పెడుతోంటే బ్రీఫ్‌కేస్‌మీద ప్రేమించు. కలహించకు! అని అర్థమిచ్చే అందమైన స్టిక్కర్.

కోపంతో ఆ స్టిక్కర్‌ను చింపేశాను.

హైదరాబాదులో బస్సు ఆగేసరికి చీకటి పడుతోంది. బస్సు దిగి ఏం చెయ్యాలా? అని ఆలోచిస్తున్నాను.

ఎవరిమీదో పగ. ఏదో తెలీని కసి నన్ను ఆవహిస్తోంది. శరీరమూ, మనసూ నాకు ఎదురు తిరుగుతున్నాయి.

నేను నిలబడి ఉన్నాను– ఆలోచిస్తూ.

పక్కనే రిక్షా ఆగింది. బెల్లు మోగింది

"ఏం సార్ వస్తారా?" అనడిగాడు.

నేనేమీ జవాబివ్వలేదు– ఏం చెప్పాలో తెలీక.

"రండి సార్, పండులాటి పిల్ల....!" ఆగిపోయాడు ఆ రిక్షా వాడు.

ఒకసారి ఆ రిక్షావాడికేసి చూశాను.

నాకతను కనిపించలేదు.

ముందుగా కాత్యాయని....

ఆ తర్వాత వీరసామి భార్య....

—ఆ తర్వాత లోకంలోని అందరు ఆడాళ్ల ముఖాలూ....

రిక్షా ఎక్కాను. కదిలింది.

—నాకు తెలుసు. నేను చేస్తున్నది నూట ఒకటో తప్పు!

—చీకటి ఆవరించుకొంటోంది. అక్కడ కాత్యాయని కూడా నూట ఒకటో తప్పుకు సిద్ధమవుతూ ఉండొచ్చు. ఇది ఆమెమీద కోపంతోనే, నేను చేస్తున్న పని!

—ఈ తప్పు చేశాక.... ఇక మళ్ళీ ఆడదాని ముఖం చూసేంత తప్పుపని మరెప్పుడూ చెయ్యను!!

●

దయ్యంతో ముఖాముఖి
ఎవరు? ఎప్పుడు? ఎలా? ఏమిటి?
సస్పెన్స్ సస్పెన్స్